ಸಂಗೀತ ಗೀತ

13143

శ్రీశంకర భగవాత్పాదకృత.

వానందలహరి

అనువాదకుడు:

సోమంచి వాసుదేవరావు

మొదటికూర్పు 500,

Printed at the

Sri Rama Krishna Printing Works.

Chicacole, (Vizag Dt)

All rights Reserved.

Rs. 0—6—0.

శ్రీరస్తు.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

ఉపోద్ఘాతము.

విద్యలన్నిటిలో నుత్తమమయినవిద్య కవిత. దాని నెఱింగిన మహనీయుఁడు విశ్వమంతయు నెఱింగినవాఁడగును. అది ఋష్యంశ సంభూతులగువారికేఁ దక్కఁ దదితరులగు నెంతటిపండితులకైన నలవడదు. దీనికిఁ దార్కాణ మాదికావ్యమగు శ్రీమద్రామాయణము రచించిన మహాత్ముఁడు వాల్మీకిమహర్షి. భారతభాగవతాద్యష్టాదశపురాణములు నిర్మించిన మహనీయుఁడు వ్యాసమహర్షి మఱియు నిట్టి మహాభాగులింకెందఱో కలరు, కావుననే "నానృషిః కురుతే కావ్యం" అనివాక్రోనఁబడినది. అట్టి ఋష్యంశమున లబ్ధమగు నాత్మకవితను, నీతిబాహ్యమై కచకుచవర్ణనాకలితమై యపవర్గసౌఖ్యమును దూరము జేయు నసత్కథాకావ్యకల్పనాశిల్పంబున వినియోగింపక దీనజనవత్సలుఁడగు నప్పరమేశుని పరమపవిత్ర చిత్రచరిత్రకీర్తనమున వినియోగించినచో నది కవికైహికాముష్మిక సుఖంబులఁజేకూర్చు. అక్కారణముననే తొంటిమహాకవులెల్లరుఁ దమకవనమును బుణ్యగాథా భాసురకావ్యనిర్మాణముననే వినియోగించి గతించినను వారిప్పటికిని ధన్యజీవనులై యశశ్శరీరులై విరాజిల్లుచున్నవారలు

అట్టి ధన్యాత్ములలో నగ్రస్థానమలంకరించినవారు, పూజ్యపాదులగు శ్రీమచ్ఛంకరాచార్యులు ఆ జగద్గురులు లోకోపకారకములుగా ననంఖ్యాకములగు గ్రంథరాజములు గీర్వాణభాషలో రచించి సకలవిబుధ సంస్తోత్రపాత్రులై జగద్విఖ్యాతసమజ్ఞానులై కీర్తిశరీరులై వెలయుచున్నారలు. ఆమ్మహామహాకృత మహాగ్రంథములలో, గీతాభాష్యము, సూత్రభాష్యము, భక్తిరసప్రధానములగు సౌందర్య శివానందలహరులు కరముఁ బేరెన్నికఁ గనియుండుట యెల్లరెఱింగిన విషయమే కదా? అందు సౌందర్యలహరి, జగజ్జననియగు శ్రీశాంకరీసౌందర్య సౌకుమార్యవిశేషములు, భక్తిరసోద్రేకముగ వర్ణింపఁబడినవి. ఈ శివానందలహరి, భక్తసులభుఁడగు నా

ఖండపరశుని చిత్రచరిత్రసంకీర్తనమున విరాజమానమై యప్రతిమానమై యలరారుచున్నయది. అట్టి యీ స్తవరాజములు, సంస్కృత భాషాపరిచితులకేకాని తదితరుల కెంతమాత్రమును బోధ్యములు కావయ్యెను.

అక్కారణమున భక్తవతంసుఁడగు శ్రీసోమంచి వాసుదేవరాయ కవిగారి సౌందర్య శివానందలహరులు, నాతికఠిన నాతిసులభశైలిని సలక్షణమగు భాషలో ధారాళముగనాంధ్రీకరించి యక్కొఱంతదీర్చి యాంధ్రలోకమునకు మహోపకారముగావించి యాంధ్రభాషా యోషకమూల్యభూషలుగా నొసంగిరి. నేనీశివానందలహరి నామూలాగ్రముగఁజదివితిని. ఆంధ్రీకరణమనితోపనీక యలరారుటంజేసి యిది సహృదయులసహృదయములఁ గరఁగింపఁగలదనినే నమ్ముచున్నాఁడను. రసోజ్జ్వలముగ మూలానుసరణముగ నాంధ్రీకరించుటతి కష్టము అది యాంధ్రీకర్తలకేకాని తదితరులకుగోచరముకాదు. మఱియు నీకావ్యము తనపితృదేవాంకితమగుట నీసుకవి పితృభక్తి సౌశీల్యతాది గుణములఁ బ్రకటించుచున్నయది వీరింతకుమున్నే సమీర సందేశాది స్వకపోల కల్పనాకల్పితకావ్యముల రచించి యాంధ్రలోకమునకుఁ గృతపరిచయులై యున్నారు. ఈసుకవివర్యుఁడు తన కవిత, నుత్తమగ్రంథ నిర్మాణమున వినియోగించి చరితార్థమొనర్చి ధన్యుఁడయ్యెను. విద్యాధికారులు, నాంధ్రపండితలోకమీ భక్తాగ్రణి మహోద్యమమునకుఁ గేలూఁతయొసఁగి యింకనిట్టి సద్గ్రంథముల రచింపని తనిఁబ్రోత్సహింతురుగాక! భక్తవత్సలుఁడగు శ్రీశశిఖండమౌళి యీ భక్తాగ్రేసరుసితో ధీసకలైశ్వర్యంబులం బ్రసాదించి నిరంతరమును కింపమైరక్షించుఁగాత!

ఇట్లు విన్నవించు,

శ్రీకాకుళము
24–12–1936

విబుధ విధేయపరమాణువు,
గరిమెళ్ల వేంకట రామమూర్తి,
ఆంధ్రోపాధ్యాయుఁడు,
మునిసిపల్ హైస్కూల్.

విజ్ఞప్తి

నేసీ శివానందలహరి నాంధ్రీకరించి యించుమించుగా నాఱువత్సరము లయినది. కార్యాంతరాసక్తుఁడ నగుటచే దీనిని నింతదనుకఁ బ్రకటింపఁ జాలకుంటిని. భక్తజనముల కత్యంతోపయుక్త మగుటచే దీని నిప్పటి కయినను బ్రకటించి ధన్యుఁడ నయితి. విద్వజ్జనములును గవివర్యులు నిందలి దోషములను మన్నింపఁ బ్రార్థితులు. ఈ పాత్రమునకు దయతో నాంగ్లభాషలోఁ దొలిపలుకు వ్రాసి యిచ్చిన శ్రీ పణ్యాల బలరామస్వామి పంతులుగారికిఁ గృతజ్ఞతాభిపూర్వక వందనము లర్పించు చున్నాఁడను.

ఇట్లు సుజనవిధేయుఁడు,

టెక్కలి,

సోమంచి వాసుదేవరావు.

Copy of Ganjam Collector's
L. Dis. 990/36 dated 3-2-1936.

Sub:—Books and Publications work by name 'Sivanandalahari' by clerk S. Vasudevarao—preface by Mr. P. Balaramaswami permission sought for.

Ref:—Tekkali Deputy Tahsildar's No. Nil dated 30-12-35 with the Chicacole Sub Collector's remarks.

No previous permission is required if the clerk S. Vasudevarao's literary pursuits are only of an occasional character, and are not to the detriment of Government work. He may publish the book which contains a translation in Telugu poems of "SIVANANDALAHARI" with the preface of the Deputy Tahsildar M. R. Ry., P. Balaramaswami to the book.

(By order)
Sd/ B. Ramamurty 4-2-36
HS for Collector.

(True copy)

Preface.

1. The four great religions of the world viz Hinduism, Budhism, Christianity and Islam, all have a common basis and the same identical goal Intellectual and cultural co-operation among these four religions promoting a feeling of kinship and esprit-de-corps, can alone effectively exert sufficient influence among the mankind to work in harmony for the universal brother-hood of man, to reach the final goal from which there is no retrogression. Each religion has a plentiful crop of pearls and gems of divine wisdom. But the discor dant notes, at play only require to be harmonised, each to work at the proper time and at the proper place of the orchestra each to have its continuous play within the ambit like the countless millions of stars with their innumerable planets each revolving in its own orbit singing the glory of God, all in a harmonious tone Various Avatars (incarnations) prophets and sages, commissioned by the Almighty father visited different spots of this blessed earth at different periods and each had his own message to deliver to man for the glorification of the Lord and for the uplift of the humanity to a higher plane. Sree Sankara Acharya is one among them

2. The crown and glory of the Hindu monis-tic philosophy is Sree Sankaracharya. He is by far the supereme-excellance to whom there is no equal. He unfolded a philosophical system which remains to this day and remains for ever and on taking its deep hold even in Europe and America thus enshrining the whole globe. He incomparably stands far aloof from the others shedding his glorious lustre for whom there is no second. He is himself in the field. All the others pale away before him like flickering dim and smoky lamps before the meteoric resplendent white light dispelling darkness every where. The biography of Sree Sankara Acharya is too well known to be summarised..

3. The work of Sivanandalahari is a masterpiece prayer sung by Sree Sankara Acharya to the glory of the Lord Siva in a sublime style which can be realised only by eminent sanskrit scholars. Neverthless the lustre is so great that even the humble blind can inwardly feel the glow of light and break forth into out bursts of delight and praise the glory of the Lord while the visionaries are often struck blind by the dazzling flashes of the resplendent meteoric white light.

4. The above work has been, in its humble way translated into Telugu verse as a consecration of service to the Lord by one of his devotees S Vasudevarao a poet one of whose works was prescribed by the Andhra university for the intermediate, examination in Arts. I most humbly bow down with folded arms before the general pubblic and implore their mercy for this imprudent act of writing a preface to this grand work when I am not equal to the task. But as an humble devotee of the Lord, I felt it as a sort of duty incumbst on me when this task was more than once thrust on me despite rapeated confessions that I am not equal to the task.

5. The Lord Siva chosen in the prayeris not the sectarian prayer confining to the sectarian diety the Siva as understood by certain sections of the Hindu community. He is the universal Lord and the prayer is so sublime and so pure that it throws one beside himself into a rapturous joy singing the glory of God with melodious ecstacy, joining in the universal dance of the Sree Nataraja I fall prostrate before the Lord to purify me from my sins and transgressions.

Dated 3-9-35
Tekkali

P. Balaramaswami,
Deputy Tahildar,
Tekkali Taluk
Ganjam District

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః

శివానందలహరి

పీఠిక

శా॥ వైదర్భీ హృదయారవిందగపు, భూ♦భారావనోదార్థ దీ
క్షాదక్షుండు, ధరాసుతప్రియముఖ♦రక్షశ్శిక్షణా క్షీణ బా
హావర్ణాతి శయుండు, భక్తజనచి♦త్తామ్భోజమాధ్వీకిరితా
మోహాపాదకుండైనకృష్ణపరమా♦త్ముండిచ్చునిష్టార్థముల్

ఉ॥ శారదనారదేందు ఘన♦సారసుధానిభమూర్తి భక్తమం
దారుండు పార్వతీశ్వరుండు♦దారుణసారస పూరపూరితే
కారమణీయుండద్రిజ♦కల్పమహీజమనంతఘోర సం
సారమహాబ్ధితారకుండు♦సత్కృపనిచ్చుత మీకభీష్టముల్.

ఉ॥ ఆర్యజనాగ్రగణ్యుని శివా♦పరమూర్తిని భవ్యసాహితీ
ధుర్యుని వాఙ్మహానిలవి♦ధూతకుతర్కరజోనికాయు ధీ
వర్యుని నాస్తిక ప్రకర♦భంజను ధన్యవరేణ్యు శంకరా
చార్యు,మదిందలంతు నని♦శంబు గురున్ మదభీష్టసిద్ధికై.

మ॥ జనతాగస్తవనీయవర్తనుని రా♦జద్భూరి తేజున్ సుధీ
వనజాతాకర రాజహంసముం గలా♦పారంగతున్ ష్ఠానద
క్షుని శ్రీరామపదారవింద భజనున్♦సోమంచి కోదండరా
మునిదైవజ్ఞవిభూషణంబునమనం♦బున్ గొల్తు భక్తున్నతిన్

క॥ హరి హర భేదం బెఱుఁగక
యిరువురను నిరంతరము సమారాధిత భక్తిన్
గరము భజియించు భక్తుల
గురుభక్తి సమన్వితంబు లొనరింతు మదిన్.

ఉ॥ అందముగాఁగ నిష్టవిబుధావళి నిట్లుమదిం దలంచి చ
క్కందనమొప్పు భక్తిశతకం బెది యేఁ దెనిఁగింపనెంచుచుం
దందగఁ దోఁచె శంకరకృతంబును భక్తినిదానమౌ శివా
నందలహర్యభిఖ్యకృతి నాదగుపుణ్యవిశేషవాసనన్.

ఉ॥ ఆకమనీయ కావ్యమధురామృత ధారలు భక్తపాళికిన్
బ్రాకటరీతి నెప్డు సులభంబుగఁ గ్రోలఁగఁజేయుదున్ మధు
శ్రీకవితా విలాసలహరీకలితంబును సౌభాగ్యమౌ తదాం
ధ్రీకరణంబు సంతతసుధీజన రంజన భాజనంబుగన్.

క॥ వినుతంబగు నీకృతిసుమ
మును సజ్జనులకు సకలబుధజన సన్మా
న్యునకును దామోదర బుధ నం
దనునకుఁ గోదండరామునకు నర్పింతున్.

శివానందలహరి

చ॥ కలితకలాస్వరూపుల, సఖండ పరస్పరసత్తపఃఫలం
బుల నవచంద్రశేఖరుల భూరిశుభప్రతిపాదులన్ మనో
జలజచరిష్ణులన్ సుఖరసస్ఫురదాత్ములఁ బార్వతీమహే
శులఁగొలుతున్ నిరంతరము శుద్ధమనస్స్ఫురనీజ కర్ణికన్ .1

గీ॥ దేవ ! భవదీయ చరితాపగావిగళిత
మై యఘరజఃపటలము వాయంగఁ దొరఁగి
భవశిఖనడంచి బుద్ధికాలువలఁ బాఱి
నామదిమడుంగుఁ గను శివానందలహరి. 2

శా॥ ఆద్యున్ హృద్యుఁ బురారిఁ బన్నగలసద్ధారున్ ద్రినేత్రున్ త్రయీ
వేద్యున్ గారుణికాగ్రగణ్యు శివునిన్ వేదండచర్మాంబరున్
జిద్యోగాత్ముని సాంబునిన్ బశుపతిన్ శ్రీకంఠు సర్వాత్మునిన్
విద్యాకారు జటాధరున్ మృగధరున్ బ్రీతిన్ భజింతున్
మదిన్ 3

మ॥ భువిలో వేఁల వేల్పులెందఱేఁగలరు శం♦భూ! క్షుద్రుల వ్వారలో
భవ! స్వప్నంబుననైన వారిఁ గొలువన్ ♦ భావింపనంభోజనం
భవలక్ష్మీధవ దుర్లభంబయిన త్వ♦త్పాదాబ్జసంసేవ భ
క్తివిశేషంబెసలారఁ జేయుమదిఁ గా♦ంక్షింతుఁ గా భవానీపతీ. 4

చ॥ కవితనుగాని వైద్యముగ♦గాని మనోహరగానసాట్య స
ద్వివిధపురాణ హాస్యవిను♦తిస్మృతిమంత్రముఖాదిసత్కళా
ప్రవణతగానిసేనెఱుఁగఁ♦బామరుఁడన్ నృపులెట్లు నన్నుఁ బ్రీ
తి వెలయఁ గాంతురో పశుప♦తీ! పశుతుల్యుని సోమునన్ గృపన్ 5

మ॥ ఘటమున్ మృత్తును రేణువహ్నిపొగయున్ ♦ గ్రావంబటంచున్ మఱిన్
బటమున్ దంతువటంచుఁ బల్కుచును గం♦ఠక్షోభమున్ జేసెయు
ద్భట వైవస్వతుఁ డోలు నే? బుధ! వృథా♦తర్కంబులన్ మానియా
నటదార్యాధవపాదపద్మ భజనా♦నందంబు నొందంగదే 6

చ॥ మనము భవత్పదాబ్జముల♦ మాటలు నీనుతులన్ గరంబులున్
వినుతసమర్చనంబునను♦ వీనులు నీకథలాలకించుటన్
ఘనమని నీదుసంస్మృతిని ♦ గన్నులు తావకమూర్తిఁ గాంచుచుం
దనితరవస్తుసంతతిఁగ♦నన్ మఱి యే గతి నా మహేశ్వరా!. 7

ఉ॥ ముత్తెపుఁజిప్పలన్ రజత♦మున్ గ్రహియించి నీరుగాజులన్
సత్తుగు కెంపులంగనిన♦చందమునన్ భవదన్యనీశులన్ గాఁ
జిత్తజవైరి! బాలిశుఁడు♦సేవనొనర్చు నిజస్వమహేశుఁగా
జిత్తమునన్ రవంతయును♦జింతనొనర్చుట హీనబుద్ధియౌ. 8

శా॥ గౌరీనాథ! బహుంపుఁ బూలను వివే♦కంబేది గంభీరకా
సారంబుంగని చోదుచ్చు, ఘోరవిపినా♦గానిర్జనప్రాంతమున్
శేరుం, గొండలనెక్కు నొక్కటి యుయా♦చిత్తాబ్జమర్పించి ని
న్నారాధించి సుఖించుటా వెఱుఁగఁడా♦న్యానాధ! యాశ్చర్యమౌ 9

చ॥ నిరతము తావకీనపద♦నీరజభక్తి సుఖోర్మికావిహా
రరతిమనంబు వొందినన♦రత్వ, మృగత్వ, పశుత్వ, కీటక
త్వరమరదేవతాత్వఖగ♦తాసుఖదన్మము లెవ్వి, గల్గినన్
హరా! భయమందసుంతజన♦నాదులతోఁబని యేమి? శంకరా!. 10

మ॥ వటువైనన్ గృహమేధియైనను బరి♦వ్రాట్టైననిస్సంగుఁడౌ
జటియైనన్ మఱియెవ్వఁడైన బరమే♦శా! యేమియౌ? నీహృ
త్పుటపంకేజము నీయధీనమయియుం♦డున్ వాఁడె నీఁవాడుద
చ్చటులాభీలభవంబు వాపుదువు ని♦చ్చన్ భక్తకల్పద్రుమా! 11

ఉ॥ కాననభూమినైన గిరి♦కందరసీమలనైన గేహమం
దైననునగ్నినైన వెలి♦నైనను నీళులనైననిల్చినన్
దానఫలంబదేమొకో? స♦దాశివ! చిత్తము నీపదంబులం
దూనిరమించువాఁడె శివ♦యోగి యతండె సుఖాత్ముఁడీశ్వరా! 12

మ॥ భవదీయాంచిత పాదపద్మయుగ సే◆వాసారముత్కృష్టసా
రవిహీనంబయి యొప్పు సంసరణపా◆రావారమందంధుడై
యవివేకంబున నీదుచుంటి; నను◆దేవా! ప్రోవు, నీకంటె నీ
భువిదీనావనులేరులేరిక స్వయం◆భూ! నేనదీనాగ్రణిన్. 13

ఉ॥ దేవ! ప్రభుండవీవగుట◆దీనజనాళికి బంధుడీవు; దీ
నావళి నగ్రగణ్యుడగదా◆మనచుట్టరికంబు చెప్పనే
లా? విబుధోత్తమా! యికమ◆నాచరితాఖిలదుష్కృతంబులన్
నీవు క్షమించి ప్రోచుటకు◆నన్కొనవేయిడ బంధురీతిగా! 14

ఉ॥ దేవయుపేక్షగాక భవ◆దీయఘనస్మృతి దూరముగా దుగా
ఢావసథంబునై పరగు◆నవ్విధివ్రాత హరింపజాలవో
యావిధి పెందలన్ ఖరన◆ఖాగ్రముచే నవలీల ద్రుంపవే
యీవిధికీవశక్తుడసి◆యెంత మయోనదియుంబొనంగునే. 15

మ॥ శివ! నాయాస్యమునందు దైన్యమును వ్రా◆సెన్ బ్రహ్మ
దానంజుమీ
భవదుష్కృత్యపకేను బాతుడను, దే◆వా! యూగతిన్
బ్రహ్మనాగ్ర
త, విశేషంబుగల గ్గొర్చు గృపార్ద్రుంబైనసీమాడ్కి నా
గ్రవు శేషించిన నాల్గుమోములను ర◆క్షన్ జేయుగాకెప్పు
డున్. 16

శా॥ స్వామీ! మత్కృతపుణ్యలాభమునవో◆త్వత్కృపాస్ఫూర్తి నో

నామీఁదంగను నీప్రసన్నతయమూనంబయ్యెనే నా భవ
చ్ఛ్రీమత్పాదయుగంబగోచరము త్వత్సేవాసమానన్న నా
నామర్త్యాళిసువర్ణమౌళితతిచే నాచ్ఛాదితంబై కదా 17

ఉ॥ శంకర! మోక్షమిచ్చుటకు శక్తుఁడవౌకటాఁడవీవయేలనన్
బంకజలోచనాదులును భవ్యపదంబులు నీకృపం గదా
పొంకమెలర్పఁగాంచిరి విభుండవు నీకృప కేది మేరనీ
కింకరునన్ను నెత్తఱిని కిల్బిషమానసుఁ జేసి పోచెదో. 18

శా॥ స్వామీ! దుర్మదభూమిపాలకగృహద్వారప్రవేశప్రక
ల్పామేయంబు దురంతముత్కటము రాశాకీర్ణముగ్రవ్యథో
ద్దామంబై చను సంసృతిన్ దిరుగు నాతాపంబుఁ జల్లార్పవే
మీ! మాదృక్కృపఁ జూచెదో విధిని నట్లేలిన్
కృతార్థుండఁగా. 19

శా॥ శర్వా! మోహవనిం జరించి యువతీసమ్యక్కుచోత్తుంగశై
లోర్వింబాఱి యభీష్టశాఖలమహోద్యోగంబునం దారితాఁ
బర్వన్ హృత్కపి భక్తిపాశమున నొప్పన్ దాని వేకట్టి నీ
గుర్వాదేశమునందునుంపఁగదె విభ్వీశా! శైలజావల్లభా! 20

శా॥ ధైర్యస్తంభక సంభృతంబు గుణబద్ధంబంచిత శ్రీకళా
ధుర్యంబున్ ఋజుమార్గసంఘటితముం దోరంబు శుద్ధంబునై
యార్యాశ్లేషితదేహ! చిత్తపటగేహంబొప్పునద్దానిలో
నార్యాయుక్తుఁడవై వసియింపఁగదె సౌఖ్యశ్రీవిలా
సంబునన్ 21

ఉ॥ మానసచోరుఁడన్యులర ♦ మాహరణేచ్ఛ వహించి దాని కె
న్నేని యుపాయముల్ గని యహీనులనుండ్లఁ బరిభ్రమించెమున్
వానిసహింప నెట్లగు నవంగహరా! యలతస్కరుఁడ స్వకీ
యానుమతిప్రవర్తకుఁ, డ ♦ యానుయతస్కరనాథ! చేయవే? 22

ఉ॥ నీపద పద్మపూజలను ♦ నిత్యము సేయుము దానికిఁ ఫలం
బో పరమేశ! బ్రహ్మపద ♦ మో యల విష్ణుపదంబొ యీయరా
వీపదునాల్గులోకముల ♦ నేఁజని యుంపఁగ నేరహంసఁగా
నో పెనుపందిగానొ సుమనోవర! నిత్యసుఖంబుఁ గూర్పవే? 23

మ॥ అలకైలాసమునన్ సువర్ణమణిసౌ ♦ ధాగ్రింబునన్ సద్గణం
బులుగొల్వన్ సతిసేవసేయఁగ సుఖం ♦ బుం బొందు దేవేశుముం
గలమూర్ధాంజలినై నమస్కృతులు ♦ వేడ్కం జేసి యోసాంబ! యో
లలితానాధ యటంచుఁ బద్మభవక ♦ ల్పంబుల్ నిమేషంబులై
చెలువారం గడపంగ నెప్పుడగునో ♦ శ్రీకంఠ సమ్యక్కృపన్. 24

చ॥ జలజభవాదిదేవతల ♦ సన్నుతిపాఠములొప్పఁగా మహ
ర్షుల జయశబ్దముల్ సెలఁగ ♦ రుద్రగణంబులు కేళిహాళి యొ
ప్పలరి ముదంబునొందు వృష ♦ భంబున నెక్కెడు నీలకంఠు న
జ్జ్వల మృగధారు భస్మవిల ♦ సన్మృదుదేహునిఁ జూచు
టున్నఁడో ? 25

ఉ॥ శ్రీకర ! త్వత్పదంచితకు ♦ శేశయయుగ్మముఁ గన్ను జేత చేతులన్
జేకొని వక్షమందుఁదల ♦ నేత్రయుగంబున నద్దుకొంచుఁ

త్స్వాత్రికట సౌఖ్యంబుఁగొని◆పద్మభవాదులకైన దుర్లభం
బై కొమరారు నిస్తులసు◆ఖానుభవంబును గాంచుటెన్నఁడో? 26

చ॥ కరమున హేమభూధ్రమెస◆గన్ ధననాథుఁడు చేరువనుండఁగా
సురమణి కామధేనుసుర◆సుందరభూజములింటనుండఁగా
శిరమునశీతభానుఁడు వ◆సింపసమస్తశుభంబులంఘురిలన్
బరఁగఁగ నీకభీష్టత◆వస్తువులెయ్యవి? యిత్తుఁజిత్రమున్ 27

శా॥ సారూప్యంబు భవత్సపర్యనమునన్◆సామీప్యమున్ సంస్తుతిన్
సారోదారుల భక్తులందవులుటల్◆సాలోక్యమున్ సత్కృపా
ధారా! సర్వచరాచరాత్మకతను◆ధ్యానాన సాయుజ్యమున్
గౌరీనాథ! యొసంగితీజనిన యిం◆కన్నేఁగృతార్థుండఁగా 28

శా॥ నీపాదాంబుజ పూజసేయుదు మదిన్◆నిత్యంబునిన్నెంతు దే
వా! పాలింపుమటంచు నీశరణము◆న్వాంఛింతు యాచింతునా
లాపంబుల్ భవదర్పితంబుగఁగృపా◆లక్ష్మీరుదృగ్జాలముల్
నాపైఁజూపు భవంబువాపుముచిదా◆నందోపదేశంబునన్ 29

మ॥ వపనోద్ధూతవిధిన్ సహస్రకరతన్◆బత్స్వాజలన్ విష్ణుతన్
లసదంచన్మృదుగంధలేపమున లీ◆లన్ సన్మరుత్త్వంబుః పా
కసమృద్ధిన్ దివిజాధినాయకతవీఁ◆కన్ బాత్రిసమ్మార్జనా
దిసమంచద్విధులన్విధిత్వమును బొం◆దింపఁగనోఁగాని, నే
నసమర్థుండను దాదృశార్చనలఁజే◆యంజంద్రచూడామణీ! 30

మ॥ కనదగ్నిస్ఫుటవిస్ఫులింగమయిలో◆కత్రాసదంబై యము
ద్ర్యనిగా యొగ్రిపలాయనౌషధమునౌ◆హాలాహలంబున్ గళం

బున సంధించియు మింగఁ బోకు మియకో◆ భూతేశ! కుక్షిస్థ భూ
తనివేశావనమున్ బొనర్పుటయె యాం◆దారాధనాసీశక్తికిన్ 31

శా॥ కీలాభీలము దేవతాభయద మహాత్మ్వం◆బుఁ గన్నారనీ
వేలీలన్ బొడఁగాంచి మించితటుగా◆ కేరీతిఁ జేకొంటి శ్రీ
జాలా! నేరెదుపండొకో? రననే◆చాదంబునం జేర్చి త
య్యా! లీలం గళమందమర్చితివి దేవా!◆నీలమో చెప్పుమా! 32

మ॥ నతియైనన్ నుతియైనఁ బూజయయినన్◆సత్కీర్తనంబైన న
స్మృతియైనన్ శ్రవణంబయైనమతి స◆ద్భక్తి నినీ కెప్పుడ
ర్పితమౌ నద్దియ ముక్తి: ముక్తి యన వే◆ఱేలేదు గౌరీపతీ!
యతిలోకా! పరదేవతాను సరణా◆యాసంబులేలా యికన్. 32

ఉ॥ శంకర! తావకీన ఘన◆సాహసమేమని చెప్పనౌను నీ
బింకము నీ సుసంస్థితియుఁ◆బెంపును నేరికిలేవు మానులున్
జంకఁగ దేవతల్ భయము◆నన్ బరువెత్తులయావధిన్ నిరా
తంకుఁడవై యొకంత వెక◆దా విహరించెదు పార్వతీశ్వరా! 34

శా॥ యోగక్షేమధురంధరుండు శుభదో◆ద్యోగుండు సర్వజ్ఞుఁడున్
రాగద్వేషవిహీనుఁడంచు బహిరంత◆ర్వ్యాపకుండున్ గృపా
భోగుండున్ బరమాంతరంగుఁడును జి◆త్పూర్ణుఁడటంచున్ నినున్
యోగేశా! తలంతు మద్ధితుఁడవై◆యుండంగదే శంకరా! 35

ఉ॥ దేహగృహంబునో పశుపతీ! కను◆శుద్ధియొనర్చి మానసో
ద్వాహముసేయ భక్తిగుణ◆బద్ధము ముజ్జ్వలపూర్ణమా మనో
మోహన కుంభమందునుతు◆పాల్పగు నీయ మగుంజిగుళ్ళఁబు
ణ్యాహమొనర్తుఁ దారకస◆మంచిత మంత్రకమున్ బఠించుచున్ 86

సుమనస్సంఘము భక్తిరజ్జుయుత హృ◆చ్ఛుభ్రోరుమంథానముం
దమిమైఁ గైకొని వేదవార్ధిఁ దఱువం◆దారంతఁ జింతామణిన్
సుమనఃపాదముఁ సుపర్వసురభిం◆ సోముం సుఖశ్రీకర
క్రిమపీయూషము నైన యీశ్వరుని శ్రీ◆కంఠుం దగం బొందరే

మేచకచిహ్నుఁ శంకరు న◆మేయుఁ బ్రసన్ను మృగాంకుఁ బూర్వపు
ణ్యాచలమార్గదర్శిత సు◆వాంశుని సద్గణసేవితుం దమో
మోచకు సోమునిం హృదయ◆పుష్కరరంగము దాల్చి నేనిజి
ద్వీచి విశాలసౌఖ్యవన◆ధిన్ విహరింతురు పండితాగ్రిణుల్ 38

మాన్యుఁడు రాజశేఖరుఁడు◆మానస పద్మపురంబునందు సౌ
జన్యతనేకనాథుఁడయి◆సత్పరిపాలకుఁ డయ్యెఁ గాన స
న్యోన్యత ధర్మమూర్తి చతు◆రంఘ్రులఁ సాఁగెనుఁ బాపమేగు పా
ప్మణ్యవినాశముం గలిగె◆దున్ మఱిఁ గాలము మేలగుం సుధీ
జన్యకళామహౌషధులు◆సత్ఫలదంబులు నయ్యెడుం గదా 39

మేధాయంత్రమునన్ వచోఘటముచే◆మేలౌ కవిత్వోపకు
ల్యాధారంబున వచ్చు తావక చరి◆త్రాంభోధినీరంబు హృ
త్కేదారంబున భక్తిసస్యముల నిం◆పేఁ బెంచుఁ జేయుం గిరీ
శా! దుర్భిక్షభయంబు లేదిఁక రమా◆సౌభాగ్యముల్ గల్గెడున్ 40

నానాపాపవిమోచనంబున కనం◆త శ్రీకళావాప్తికిన్
ధ్యానస్తోత్రనతిప్రదక్షిణ సప◆ర్యాలోకనాకర్ణనా
ధీనస్వాంతవచశ్శిరోంఘ్రికరసం◆ద్వృత్తాశ్రవస్సన్నిమి
త్తానూనస్థితిఁ గల్గఁజేయుము కృపా◆వ్యాపార పారంగతా! 42

మ॥ ఘనగాంభీర్యము గడ్తగా ధృతియ ప్రాకారంబుగా సద్గుణా
ళిని లీలన్ సైన్యముగా నవేంద్రియము లో♦లిన్ ద్వారముల్ గాఁగళల్
ధనముఖ్యాఖిలవస్తుసంతతిగ నా♦థా! సన్మనోదుర్గమం
దును బొల్పారును దాసినుండఁగదె యో♦ సర్గాధినాథా! శివా! 42

మ॥ ఘనవిస్తీర్ణతఁ బొల్చు మామక మనః♦కాంతార సీమాంతరం
బున మాత్సర్యముఖోగ్రజంతుతతి యా♦మోదంబునం గ్రుమ్మచున్
జనుసుమ్మీకికిరాత! నీవు మృగయా♦వానావినోదంబులం
గనుమద్దానిని జంపి యిట్టటు సనం♦గా నేలాకో యీశ్వరా! 43

మ॥ కరలగ్నోరుమృగుణ్ గరీంద్రహరు వ్యాఘ్రచ్ఛేదిచర్మాకృతిన్
గిరిశుం జంతుహరుక్ జగద్విలయునిన్♦ శ్రీకంఠుఁ బంచాననున్
నిరతంబున్ మదనంతమానసగుహా♦న్నెఁదాల్చియుండంగనా
కరయున్ భీతిపాలుశక్తి చిత్తమునధై♦ర్యశ్రీ విడంబించెడున్ 44

శా॥ వేదత్ర్మాజశిఖాన్విత ద్విజసము♦ద్వేలంబు నిత్యంబుగా
మోందా పాపముఖేదభేదము సుధా♦పుంజీభవత్సత్ఫలం
బై దీపించు నిమేశు పద్మ్యగకళా♦యంబున్ విహారస్థలిం
గాఁ దోడ్తో నొసరింతు మానసవిహం♦గా! పోతు మాడాడకున్ 45

చ॥ వరనఖరాజికాంతి విభ♦వస్ఫుటమున్ శశిచంద్రికాసుధో
త్కరమును బద్మరాగలలి♦తంబును హంసచయాశ్రితంబునై
పరమశివాంఘ్రి సౌధమున♦భక్తివధూసహితంబవై నిరం
తరము యథేష్టలీలల నొ♦నర్పుము మానసరాజహంసమా! 46

మ॥ గిరిశధ్యాన వసంతమందెనఁగె హృ♦త్క్రీడావనంబందఘో
త్కర జీర్ణచ్ఛదపాళిభక్తిలతికా♦కాండంబు పుణ్యప్రవా

శరుచుల్ సద్గుణకోరకంబులు వరా♦లాపప్రసూనంబులున్
సరవిన్ జ్ఞానసుధామరందలహరుల్♦సంవిత్ఫలాభ్యున్నతుల్ 47

శా॥ సత్యానందరసాలయంబు సుమన♦స్స్వాంతాంబుజాతశ్రియం
బత్యంతాచ్ఛము సద్విజార్చితమఘ♦వ్యాఘాతముఁ వాసనా
భూత్యాకీర్ణము శంకరస్మృతిశర♦త్పూరంబు సద్దానిలో
నిత్యంబుండు మనోమరాళమ! వృథా♦నృత్యశ్రమంబేటికిఁ 48

శా॥ ఆనందామృతపూరితంబయి శివాం♦ఘ్ర్యబ్జాలవాలోద్యతం
బై నైశ్చల్యవసత్యుపఘ్నమయి భ♦క్త్యంచల్లతాపాళియొం
తేసత్త్వాహ్వదికాయమానపటలిఁ♦దీపించు శాఖోపశా
ఖానూనంబఘదూరమై యదిఫలా♦వాప్తిన్విడంబించుతఁ 49

శా॥ సాయంకాలవిజృంభితంబు, శ్రుతిశీ♦ర్షస్థానసంవాసి; సు
శ్రీయుక్తభ్రమరాభిరామము, సకృ♦చ్ఛిద్వాసనాశోభి, శ్రీ
భూయిష్టంబు, రుభోగిభూష, సుమనః♦పూజ్యంబు, మాశ్లేషిప్రా
తేయశ్రీగిరిమల్లికార్జునమహా♦లింగంబు సేవించెదఁ. 50

శా॥ భృంగీచ్ఛానటనోత్కటుఁ గరిమద♦శ్రీచోరునిఁ మాధవా
భంగాహ్లాదమహాసితాకృతిని శు♦భ్రప్రంచబాణాదృతిన్
రంగచ్ఛ్రీసుమనోవనుఁ ఘనమనో♦రాజీవరంగంబునం
దుంగోల్తుఁ భ్రమరాధిపాఘసిసనా♦మన్శ్రీధరావాసునిన్ 51

శా॥ కారుణ్యామృతవర్షి ఖండితవిప♦ద్గాఢోగ్రతాపుఁ మహా
ధీరుఁ సజ్జనసేవితుఁ ఫలితస♦ద్విద్యాకళాసస్యని
చ్ఛాయారూపుఁ ఘనభక్తకేకినటనుఁ♦త్ర్యమ్రభృన్నివాసుఁ జటా
ధామున్ మానసచాతకంబది సము♦ద్యత్ప్రీతినిన్ గోరెముఁ 52

శా॥ శ్రీమద్వ్యోమశిఖిన్ మహాగిరిఫణిహారిన్ బ్రహ్మశబ్దోప దే
శామేయారవకేకినాగమశిఖోద్యానోత్సవాసక్తిసన్
శ్యామత్వాంబుధరజాబ్దనీలరుచి సంధ్యాలోకనామోది సు
స్థేమశ్రీభవనీలకంఠము మదిం జింతింతునశ్రాంతముల్. 53

మ॥ ఘనకాలంబుగనంజ, శ్రీహరి కరాఘాతప్రభూతానక
ధ్వనియే వారిదగర్జగా, సురదృగంత శ్రీలుసౌదామినీ
వనిగా, భక్తముదశ్రుధారలు మహావర్షంబుగాఁబార్వతీ
వనజాతాక్షిమయూరిగాఁదనరు నెవ్వండామహాతాండవా
భినయశ్రీనిధిఁగొల్తు సంతతము శ్రీవిన్ నీలకంఠేశ్వరున్. 54

శా॥ ఆద్యుండప్రతిమానతేజుఁడుశ్రుతివ్యాహారవేద్యుండు స
ద్విద్యానందమయాత్మకుండుత్రిజగన్నిత్యావనోద్యోగియున్
సద్యోగీంద్రమనోగృహుండుదివిషత్సంస్తూయమానుండుమా
యాద్యస్పృశ్యుండుజటాధరుండుశ్రుతిలీలాహ్లాదియిచ్చున్ సిరుల్

శా॥ నిత్యుండున్ద్రిగుణాత్ముఁడు ద్రుతపురానీకుండు సుశ్లోకుఁడున్
శాత్యాయనస్వధినాయకుండుమునిహృత్కామోరువిస్మూర్తి
యున్.
సత్యుండాదికుటుంబి యాదిజటియామ్నాయాంతసంచారియున్
భృత్యత్రుండును నృత్యసంభ్రముఁడుఁశంభుండిచ్చునిష్టార్థముల్

శా॥ దేవా! స్వోదర పోషణార్థము యర్థిన్నేను శ్రీమంత దు
స్సేవాలోలుఁడనై చరింతును భవత్సేవన్ మెలంగన్ జనుం
డై వర్తింతును మత్పురాచరిత పుణ్యశ్రీవిశేషంబునన్
భావంబందు వసింతువట్లగుటఁగావన్ రావెసర్వాంతరా 57

మ॥ భవ! పద్మాప్తుఁడొకండయి త్రిభువనవ్యాప్తాంధకారంబు ద్రో
చి వెసన్ లోచనగోచరుండగుఁ గదా శ్రీకంఠ నీవన్నఁ గో
టివివస్వంత మహాప్రభాయుతుఁడవై కీర్తిన్ బ్రకాశింతు నా
యవివేకోగ్రతమంబుఁ బాపి తగఁ బ్రత్యక్షంబుగా వేశివా! 58

మ॥ విలసత్పద్మవనిన్ మరాళము ప్రభావ్యగ్రమ్ముగన్ జాతకం
బులు పద్మప్రియుఁ జక్రసంతతి శరత్పూర్ణేందుఁ జందాద్రితపం
బుల నిత్యంబుఁ జకోరపాళి యెటు ప్రాపుం గోరు నారీతిఁ గే
వలసౌఖ్యప్రదతావకీన చరణాబ్జంబెచ్చుఁ జిత్తంబోగిన్. 59

మ॥ వటుదన్ బోయెదు వాఁడు తీరముఖమున్ బాంధుండు నీడన్ భయం
కర వర్షాచకితుండు గేహమును నీఁకన్ సత్ప్రభున్నిర్ధనుం
డరయంజీకటిఁ గుందుమానవుఁడు నత్యంతంబు దీపంబు నే
నరణింగోరు నాయట్లుగోరెద మహేశశ్రీపదాంభోజముల్ 60

మ॥ నిజబీజావళి యూడుగున్, నదియు మున్స్నిటిన్ లతల్ చెట్టు న
క్కజమారన్ సతినాథుసూదియునయస్కాంతోపలం బెట్లు పొం
దఁజనుందద్గతిఁ గల్మషాపహభవత్పాదారవిందద్వయీ
భజనంబున్ మదిపొందభక్తియనఁ జెప్పంజెల్లుభూమండలిన్ 61

చ॥ శివ! ముదఖండబాష్పములఁ జేఁ బులకంబులు గల్గఁజేయు శై
చవిధి నారతంబుఁ దగు ఛాదనముం బొనరించు వాగ్దర
ప్రవరమునన్ గథామృత పరంపరఁ గ్రోలఁగనిచ్చు భూతిర
క్షవొనరఁ జేయు ధ్యానసుఖశయ్యను బండఁగఁ జేయు భక్తిమా
త వివిధభక్తలోక శిశుతా జనపాళికభీష్టదాతయై 62

చ॥ చినిఁగిన ప్రాఁతచెప్పు శశిశేఖరు బొమ్మలఁ జేరెఁ బుక్కిలిం
చిన యుదకంబు సాంబునభిషేచనమయ్యెను భక్తముక్తమై

తనరిన మాంసమున్గల విందారి నివేదనమయ్యె భక్తుఁడై
వనచరుఁడౌ ప్పెఁ జిత్రతర భక్తియు నేమియొనర్పదిమ్మహిన్ 63

మ॥ రవిజోరఃఫలకప్రతాడనము ఘోరంబౌనపస్మార భూ
తవినాశంబు నమత్సురావళి మహోద్యన్మౌళి సంఘర్షణం
బవనీ భృద్వరభవ్యపర్యటనముల్ సాంబా! భవత్పాదుకా
వ్యవహారంబులు హీరపాదుకలుగా నమ్మనం బెప్డుఁగో
ల్పు విహారంబొనరింపవే ఘనకృపాలోలా! భవానీ పతీ! 64

ఉ॥ ఏనరవర్యుఁ డెప్పుడు మహేశపదాంబుజ సేవసేయు నె
వ్వానిని గాంచి దండిజపక్షము దన్నునటంచు నెమ్మదిన్
గ్లానివహించు వాని పసకండజములుంగని దేవతావళుల్
మానితమాళి రత్నచయలాలితకాంతులఁ బూజసేయు న
వ్వానిని ముక్తికాంతవర భావముతో సుఖఁజేయు నిచ్చలున్

శా॥ లీలార్థంబుగ నీవు సర్వజగముల్ నిర్మింతు తద్వాసనల్
లీలామాత్రమ్ము గాళి: యట్టికృతముల్ నేఁజేసినన్ నీకొగిన్
హాళింగూరుచుఁగాన నీవు కరుణాసాంగేక్షః శ్రీ ననున్
బ్రాలేయాచలకన్యకారమణ! కర్తవ్యంబు పాలింపఁగన్ 66

క॥ నానానందాశ్రుజలా, మానస్ఫుట పులకలక్షితోద్యద్భోగ
స్థానము ముముక్షుసేవ్యా, పైనెగడెడు శైవభక్తి నారాధింతున్

క॥ అమిత ముదమృతస్నానం, బమలభవత్పాదగోష్ఠమందెందు నెసం
గుమదీయభక్తిధేనువు, నమహేశా! పశుపతీకసంగోను ముక్పపన్

శరుచుల్ సద్గుణకోరకంబులు వరా♦లాపప్రసూనంబులున్
సరవిన్ జ్ఞానసుధామరందలహరుల్♦సంవిత్ఫలాభ్యున్నతుల్ 47

శా॥ సత్యానందరసాలయంబు సుమన♦స్స్వాంతాంబుజాతాశ్రయం
బత్యంతాచ్ఛము సద్ద్విజార్చితమఘ♦వ్యాఘాతముఁ వాసనా
భూత్యాకీర్ణము శంకరస్మృతిశర♦త్పూరంబు సద్దానిలో
నిత్యంబుండు మనోమరాళమ! వృథా♦నృత్యశ్రమం బేటికిఁ 48

శా॥ ఆనందామృతపూరితంబయి శివాం♦ఘ్ర్యబ్జాలవాలోద్గతం
బై నైశ్చల్యవసత్యుపఘ్నమయి భ♦క్త్యాచల్లతాపాళి యొం
తేనల్స్వాహృది కాయమానపటలిఁ♦దీపించు శాఖోపశా
ఖానూనంబఘుదూరమై యది ఫలా♦వాప్తిన్ వడంబించుతఁ 49

శా॥ సాయంకాలవిజృంభితంబు, శ్రుతిశీ♦ర్షస్థానసంవాసి; సు
శ్రీయుక్తభ్రమరాభిరామము, సకృ♦చ్ఛిద్వాసనా శోభి, శ్రీ
భూయిష్టంబు, రుభోగిబూష, సుమనః♦పూజ్యంబు, మాల్లేషిప్రా
తేయ శ్రీగిరిమల్లికార్జునమహా♦లింగంబు సేవించెదఁ. 50

శా॥ భృంగీచ్ఛా నటనోత్కటుఁ గరిమద♦శ్రీచోరునిఁ మాధవా
భంగాహ్లాదు మహాసితాకృతిని శు♦భస్పంచబాణాదృతిన్
రంగచ్ఛ్రీసుమనో వనుఁ ఘనమనో♦రాజీవరంగంబునం
దుంగొల్తుఁ భ్రమరాధినాథుని సనా♦మున్ శ్రీధరావాసునిన్ 51

శా॥ కారుణ్యామృతవర్షి ఖండితవిష♦ద్గ్రాఘోగ్రతాపుఁ మహా
ధీరుఁ సజ్జనసేవితుఁ ఫలితస♦ద్విద్యాకళాసస్య ని
చ్ఛాయాపుఁ ఘనభక్త కేకినటనుఁ♦ఝమ్మభృన్నివాసుఁ జటా
ధారున్ మానసచాతకంబది సము♦ద్యత్ప్రీతి నిన్ గోరెడుఁ 52

శా॥ శ్రీమద్వ్యోమశిఖిన్ మహోగ్రఫణిహారున్ జిహ్మశబ్దోప దే
శామేయారవకేకినాగమశిఖావ్యాప్తోత్క(టా)గారిసిన్
శ్యామత్వాంబుధరజాబ్దనీలరుచి పర్యాలోకనాగామోది సు
స్థేమశ్రీభవనీలకంఠము మదిం జింతింతునశ్రాంతమున్. 53

మ॥ ఘనకాలంబుగసంజ, శ్రీహరి కరాఘాతప్రభూతానక
ధ్వనియే వారిదగర్జగా, సురదృగంత శ్రీలుసౌదామినీ
వనిగా, భక్తముదశ్రుధారలు మహావర్షంబుగాఁబార్వతీ
వనజాతాక్షిమయూరిగాఁదనరుసేవ్యాండామహాతాండవా
భినయశ్రీనిధిఁగొల్తు సంతతము ధీవిన్ నీలకంఠేశ్వరున్. 54

శా॥ ఆద్యండప్రతిమానతేజుఁడుశ్రుతివ్యాహారవేద్యుండు స
ద్విద్యానందమయాత్మకుండతిజగత్సిద్ధాంతనోద్యోగియున్
సద్యోగీంద్రమనోగ్రహుండుదివిషత్సంస్తూయమానుండుమా
యాద్యస్పృశ్యుండుజటాధరుండుశ్రుతిలీలాహ్లాదియిచ్చున్ సిరుల్

శా॥ నిత్యుండున్ ద్రిగుణాత్ముఁడు ద్ధుతపురానీకుండు సుశ్లోకుఁడున్
కాత్యాయన్యధినాయకుండుమునిహృత్కమలోరువిస్ఫూర్తి
యున్.
సత్యుండాదికుటుంబి యాదిజటియామ్నాయాంతసంచారియున్

భృత్యవ్యక్తుండును నృత్యసంభ్రముఁడుశంభుండిచ్చునిష్టార్థముల్

శా॥ దేవా!స్వోదర పోషణార్థముఖ్యులార్థిన్నేను శ్రీమంత దు
స్సేవాలోలుఁడనై చరింతును భవత్సేవన్ మెలంగన్ జనుం
డై వర్తింతునుమత్పురాచరిత పుణ్యశ్రీవిశేషంబునన్
భావంబందు వసింతువట్లగుటఁ గావన్ రావెసర్వాంతరా 57

మ॥ భవ! పద్మాప్తుఁ డొకండయో క్షితినభో♦వ్యాప్తాంధకారంబు ద్రో
చి వెసన్ లోచనగోచరుండగుఁ గదా♦శ్రీకంఠ నీవన్నఁ గో
టివివస్వంత మహాప్రభాయుతుఁడవై♦తీవిన్ బ్రకాశింతు నా
యవివేకోగ్రతమంబుఁ బాపి తగఁ బ్ర♦త్యక్షంబుగా వేశివా! 58

మ॥ విలసత్పద్మవనిన్ మరాళమును బ్రా♦వృణ్మేఘమున్ జాతకం
బులు పద్మప్రియుఁ జక్రసంతతి శర♦త్పూర్ణేందుఁ జందాత్రిపం
బుల నిత్యంబుఁ జకోరపాళి యెటు వాం♦ఛుంగోరు నారీతిఁ గే
వలసౌఖ్యప్రదతావకీన చరణా♦బ్జంబెంచుఁ జిత్తంబొగిన్. 59

మ॥ వఱదన్ బోయెడువాఁడు తీరముఖమున్♦ శ్రాంతుండు నీడన్ భయం
కర వర్షాచకితుండు గేహమును నిం♦కన్ సత్ప్రభున్నిర్ధనుం
డరయంజీఁకటిఁ గుందుమానవుఁడు న♦త్యంతంబు దీపంబు నే
నరణింగోరునోయుల్లుగోరెదమహే♦శశ్రీపదాంభోజముల్ 60

మ॥ నిజబీజావళి యూడుగున్, నదియు ము♦న్నీటిన్ లతల్ చెట్టు న
క్కజమార్గన్ సతినాథుసూదియునయ♦స్కాంతోపలంబెల్లువోం
డఁజనుందద్గతిఁ గల్మషాపహభవ♦త్పాదారవిందద్వయీ
భజనంబున్ మదివొందభక్తియనఁ జె♦ప్పం జెల్లుభూమండలిన్ 61

చ॥ శివ! ముదఖండబాష్పము ల♦చేఁ బులకంబులు గల్గఁజేయు శౌ
చవిధిననారతంబుఁదగు♦ఛాదనముల్ బొనరించు వాగ్దర
ప్రివరమునన్ గథామృత ప♦రంపరఁ గ్రోలఁగనిచ్చు భూతిర
క్షవొనరఁ జేయు ధ్యానసుఖ♦శయ్యను బండఁగఁ జేయు భక్తిమా
త వివిధభక్తలోక శిశు♦తా జనపాళికభీష్టదాతయై 62

చ॥ చినిఁగిన పాతచెప్పు శశి♦శేఖరుబొమ్మలఁ జేరెఁ బుక్కిలిం
చిన యుదకంబు సాంబునభి♦షేచనమయ్యెను భక్తముక్తమై

తనరిన మాంసముగ్గ విందాకె నివేదనమయ్యె భక్తుఁడై
వనచరుఁడొప్పెఁజిత్రతర భక్తియు నేమియొనర్పదిమ్మహిన్ 63

మ॥ రవిజోరఃఫలకప్రతాడనము ఘోరంబౌనపస్మార భూ
తవినాశంబు నమస్సునావళి మహోద్యన్మౌళి సంఘర్షణం
బవనీభృద్వరభవ్యపర్యటనముల్ సాంబా! భవత్పాదుకా
వ్యవహారంబులు హీరపాదుకలుగా నస్మచంబెప్డుఁగో
ల్పు విహారంబౌనటెంపవే ఘనకృపాలోలా! భవానీ పతీ! 64

ఉ॥ ఏనరవర్యుఁడెప్పుడు మహేశపదాంబుజ సేవసేయు నె
వ్వానినిగాంచి దండిరిజవక్షము తప్పునటంచు నెమ్మదిన్
గ్లానివహించు వాని పటకంపముల్గని దేవతావళుల్
మానితహారి రత్నచయ లాలితకాంతులఁ బూజసేయు న
వ్వానిని ముక్తికాంతవరభావమునన్ సుఖఁజేయు నిచ్చలున్

శా॥ లీలార్థంబుగ నీవు సర్వజగముల్ నిర్మింతు తజ్మానవుల్
లీలామాత్రమృగాళి: యెట్టికృతముల్ నేఁజేసినన్ నీకొగిన్
హాళింగూరుచుఁగాన నీవు కరుణాపాంగేక్షణ శ్రీ నను న్
బ్రాలే యాచలకన్యకారమణ! ర్వ్యంబు పాలింపఁగన్ 66

క॥ నానానందాశ్రుజలా, మానస్ఫుట పులకలక్ష్మీ శోభద్యద్భాగ
స్థానము ముముక్షుసేవ్యం, బై నెగడెను శైవభక్తి నారాధింతున్

క॥ అమిత ముదమృతస్థానం, బమలభవత్పాదగోష్ఠమందెందు నెనం
గు మదీయభక్తి ధేనువు, నమహేశా! పశుపతీ! కరంగొనుము కృపన్

చ॥ జలధిపశుత్వము౯ గుటిల♦చారత ఘోరకళంకితాదుల౯
గలిగినవాఁడఁగాను శివ!♦కల్గిన నీతలమానికంబుగా
నలరిన వాఁడనౌదుఁ దుహి♦నాంశుఁడు దేశికదూరుఁడు౯ గలం
కలసితుఁడు౯ నిశాచరుఁడు♦గాఁడె శిరోమణిగా మహేశ్వరా!69

క॥ జగదధిపుఁ బ్రసన్ను నిప్రభుగ నగణితఫలదాయకు సుమ♦హారాజవతం
సుఁగలాఁడమని లోవెలిగని గొలుతును స్వతంత్రబుద్ధి♦నిచ్చలు
శంభున్. 70

ఉ॥ భాసుర భావచాపమును♦భక్తిగుణంబున వంచి యుల్లసత్కై
లాస పతిస్మృతిప్రదర♦లాఘవకేళిని బాపశత్రునం
త్రానమొనర్చి నెమ్మదిమ♦దంబును బొంది సుధీవరుండు మా
హేశరమా విలాసము వ♦హించి చరించి సుఖించు నెంతయు౯

చ॥ స్మృతిమహితాంజనంబునఁ ద♦శేషతమోవరణస్థలి౯ శివాం
చితబహునామమంత్రబలి♦చేఁ గడుఁ ద్రవ్విను రాశ్రితంబున౯
దతఫణిభూషితంబునగు♦నాగవిదారిపదోరుసన్నిధి౯
ధృతిమతులైన భక్తులు మ♦దింగని ధన్యతఁ బొల్తురిమ్మహి౯.72

శా॥ భూదారుండు రమేశ్వరుం డెరుదిది౯♦మోహించి తానొందె నా
భూదారత్వము దానికంటెఁ గలదే?♦ముక్త్యేమధీరాజి స
త్కేదారంబగు పార్వతీశపద పం♦కేజాత సేవానగా
మోదంబొందుము నిష్కళంకమున మా♦ఫుల్లాంబుజాతోపమా!

క॥ ఆశాంబరు పాదాంబుజ మాశాక్లేశాదిదుష్ట♦మగు వాసనల౯
వాసితమగు హృత్పేటిక దాశుభ్రమొనర్చుఁగాక తతవాసనల౯

క॥ ధ్రువలక్షణాంచితము వేగవిలసితముఁ జిత్రగతియుఁ ♦ గల్యాణియుదో
షవిదూరముఁ జిత్తాశ్వము భవ! యధిరోహింపు వృషభ ♦ వాహా!
స్మరారీ! 75

చ॥ భవపద పుష్కరంబున ♦ భక్తి ఘనాఘన మాలతుష్టి వృ
ష్టి వెలయఁజేయుచున్నదది ♦ చెల్వుగ నేని మనస్తటాకమం
దవిరతలీలఁ జెందునిల ♦ నా పురుషోత్తముజన్మసస్యముల్
మిపులఫలించు సంతతమ? త్రికవిలోచన! పాపమోచనా ! 76

చ॥ పతివిరహంబునన్ వనరు ♦ భామినివోలె మదీయబుద్ధి యుం
చితభవదీయ పాదసర ♦ సీరుహ సక్తి నినామమంత్రమున్
మతిజపియించి మోహమున ♦ నూసితకీర్తన దర్శనస్మృతుల్
నతమొనరించు సుస్థిరతఁ ♦ జక్కనఁ గూర్చుటకై మహేశ్వరా 77

చ॥ సదయ ! భవత్పదాబ్జపరి ♦ చర్యయొనర్చుటయందు శిక్షలోఁ
బాదలె విధేయతన్ దనరెఁ ♦ బొల్పగుశుద్ధమనంబు నొందె, నీ
పదవనజాశ్రయంబుఁగనె ♦ భావభవారి! మదీయబుద్ధి స
ద్విధి నొనరింపు దానికుప ♦ దేశము దేవ! సవోధకుంబలెన్. 78

ఉ॥ యోగిహృదబ్జసంచరణ ♦ యోగ్యము తావక పాద పద్మమో
భోగివిభూషణా! వికట ♦ భూరికఠోరము ధాత్రిరాజ వ
క్షోగురుపీఠిఁ దన్నుటనఁ ♦ గుందుమనంబు మృదుత్వశోభి ల
క్ష్మగణనీయ పాదవర ♦ పీజముఁ జూపుముచేత నొత్తెదన్. 79

ఉ॥ వీఁడెఁకబుట్టు, బ్రాయివరి ♦ వీనిమువంబిఁ,క నుండఁగల్గు నా
కాడనటంచు నేఁబుడమి ♦ యందు జనింపక మున్న కొండబల్
వాడలసంచరించు నల ♦ వాటొనరించితి కాక యుండినన్

మేడలు మిద్దెలుం బువులు♦మేలిమి పాన్పులు వేసులుండఁగాఁ
బోఁడిమి లేని తాలపయిఁ♦బోవుచు నృత్యము సేయు నేటికిన్ 80

చ॥ భవ! భవదీయ దివ్య పద ప♦ద్మ సమర్చనఁ గొంతసేపు, భ
క్తి విశద భావతత్పర సు♦ఖత్వము నందఁగఁ గొంతసేపు, త్వ
త్ప్రవిమల సత్కథాశ్రవణ♦తత్పరతన్ మతిఁ గొంతసేపు, నీ
దవు నుతిఁ గొంతసేపిటు ము♦దంచితబుద్ధి దర్పితంబు సే
యు వరమనుష్యుఁ డేబ్రతికి♦యుండియు ముక్తిఁ గలాఁడిలాస్థలిన్

ఉ॥ బాణము వాహనంబు మఱి♦భార్గవు ప్రుదంగవహుండు నెచ్చెలిన్
ఘోణియునై తిరివిక్రముఁడ♦సంతతి భక్తిని నేత్ర పూజయున్
రాణఁ గలిర్పఁ జేసి సుక♦రంబుగ మెసఁగ మొందె నట్టిఁడే
కాన నజాది దేవతల♦కంటెను బూజ్యుఁ డనంతుఁ డయ్యెఁగా. 82

ఉ॥ పుట్టువు చావు గల్గి సుక♦ముల్ గనఁజాలని దేవతాళిఁ జే
పట్టి సుఖంబు కెంత సుల♦భంబగునే? యజ నాంబునీశుఁ జే
పట్టి భజించు వారలెయ♦భంగసు ఖాంబుధు ఖురీవిగాహమున్
గట్టిగఁ గాంచు వారలటు♦గావున శంకరుఁ గొల్వు డెందమా! 83

మాలిని॥ అకలుషమతి కన్యన్♦ధ్యాతయు మ్మత్పదన్ నీ
నికటమున భజింపన్♦నేనయిత్తుర్ గృపన్ మా
మకహృదయ గృహాశ్రి♦మన్ననన్ బాల్చుమీశా!
సకలభువన బంధూ!♦సచ్చిదానంద సింధూ!. 84

క॥ జలధిమథింపఁగఁ జాలన తలమును భేదింపఁజాలఁ♦దగమ్మృగయా లీ
లల నెఱుఁగనశివసుమభూ షణుపరిధానముల నెట్లొ♦సంగుదునభవా!

శా॥ పూజాద్రవ్య సమృద్ధికూర్పఁబడె శం♦భూ! దేవ! యట్లయ్యునే
యోజం బూజలొనర్తు దుర్లభములై♦యొప్పారు క్రోడత్వమున్
రాజద్దివ్యఖగత్వమున్ బడయఁ, గా♦నన్ నీశిరఃపాదముల్,
రాజీవాక్ష! విధుల్ గనన్ గలిగినా♦రా? వానినిక్కంబుగన్. 86

క॥ గ్రాసము విషము, కలాపము వాసుకి, వసనంబు తోలు♦ వాహనము
వృషంబో సాంబ! నీకుఁ గలవే మిా శక్తుఁడవౌ నా భక్తి♦యే యిమ్ము
కృపన్ 87

గీ॥ వారిధికిఁ గట్టఁగట్టిన♦ వాఁడనైనఁ బర్వతాధిపు నడఁచిన♦ వాఁడనైన
బద్మభవుఁ గూడ మించిన వాఁడనైన భవ'భవత్పూజవినుతిభా♦
వనలు సేతు. 88

క॥ నతులను నుతులను బూజల, స్మృతులను వలరెదవో లేక♦ మేయాస్త్ర
శిలా
హతులను ముసలాహతులను, శితికంఠా! యలరెదవో న♦చిం
పవె కృపతోన్. 89

గీ॥ ఈశ! యున్నతయోగంబు లెఱుఁగనేను నుడులనీసత్కథావళి♦
నుడువుచుందు
నీశ్వరుని నిన్నెడఁద భజించుచుందు శిరసు చేనంఘ్రులకు
నమస్కృతి యొనర్తు. 90

క॥ శితికంఠ! త్వత్కృపన్ హృద్గతతమము తొలంగె జ్ఞాన♦కాంతులు
వెలిఁగెన్
సతమును సంపత్కరమును దతమోక్షాధారమగు ప♦దంబు భజింతున్

చ॥ విధిలిపిసూచకంబులును♦ భీతిదపాపకృతంబులైన దు
ర్విధియును దుఃఖపంకమవి♦వేకమహంకృతి దుర్వచస్సులున్

సదయ! భవత్కృపన్ దొలఁగె♦సారభవ వ్యథ నాలకించుచున్
ముదమును గాంచున్గని స♦ముద్ధరణం బొనరింపు శంకరా!

క॥ సోమకళాధర శిరమును; గోమల ఘనకంఠమునున♦ కుంఠము
గిరిజారామాభిరామ తేజము; మామకహృదయమున నిలుచు ♦
మక్కువనెపుడున్ 93

ఉ॥ భర్గునిబల్కు నాలుకయు♦భర్గునిఁజూచెడు నేత్రపద్మముల్
భర్గుని బూజసేయు కర♦పంకజముల్ శివునెప్పుడున్ మనో
దుర్గనివాసుఁజేయు మహి♦తుండు గృతార్థుఁడు ధన్యుఁడిమ్మహిన్
దుర్గనివాస! యీశ! నఖ♦ధూత విధాతృమహోత్తమాంగకా! 94

గీ॥ మత్పదంబులుమిగులఁగో ♦ మలములకట! నీమనంబతి కఠిన మే
నేమిగతిని
నచటఁజరియింతునను సంది♦యంబువిడువు గిరులలో దేవితోనెట్లు
దిరిగెదోకొ 95

క॥ త్రిపురహర! మానసమద ♦ ద్విపమును ధైర్యాంకుశమున
వేకొని నీ ది
వ్యపదాలానమునందున్ గృపమైఁగట్టఁగదె భక్తి♦శృంఖల
చేతన్. 96

క॥ పరమశివ! సమదమును నుద్ధురమగు హృదయ కరి చెలఁగి♦
తోరపు గతులన్

జరియించు నలుగడల భక్తిరజ్జువున దానిఁగట్టు • తిరముగ
నుండఁగ. 97

చ॥ లలితసువర్ణయుక్త పద • లంకృతి శోభిత, సాధువృత్త, మం
జులపద సంయుతన్ సుగుణ • సుందర లక్షణ లక్షితన్ సము
జ్జ్వల మహితార్థ రేఖయు ల • సద్ధ్వనయాభరణన్ శివా! సుధీ
కులనుతఁగొమ్ము మన్ప్రచిర • కోమలకావ్యవధూలలామమున్. 98

చ॥ భవ! భవదీయశీర్షమున • బాదములన్ గన బ్రహ్మవిష్ణువుల్
భువిని మరాళఘోణివపు • వుల్ ధరియించి దివిన్ భువిన్ జరిం
చి విఫలయత్నులైరి శశి • శేఖర! నేనన నెంతవాఁడ నీ
యవిరళ సత్కృపాఘన క • టాక్షములన్ బ్రసరింపు నావయిన్ 99

ఉ॥ దేవ! విధాతృముఖ్యులు మ • దిన్ స్తుతిపాత్రులనందఱున్ రహిన్
భావనసేయునప్డు నినుఁ • బ్రప్రథముండని యెన్ను రీశ్వరుం
డే వరదైవతంబా యని • యెంచుటయందు నిన్నె యథార్థఁగా
భావనసేసి రేను మృష • వల్కను నిక్కువ మిద్ది శంకరా! 100

మ॥ సుకవిస్తోమ మనఃప్రమోదకర మై • సూక్తిప్రసూనప్రశా
సకలాపంబయి భక్తిసారభ నిధా • నంబై యుమానాథది
వ్యకథోద్యాన పరిస్థితంబయి యఖం • డామేయ దివ్యత్ఫల
ప్రకరంబీకృతి పారిజాతమును దృ • గ్రమ్యంబుగాఁ జొల్పుచున్.

తే॥ గీ॥ విబుధ జనములచేత సే • వితము నగుచు
భక్తలోకంబునకు శుభ • ప్రదము నగుచు

శ్రోతలకు వక్తల కభీష్టదాతయగుచు
ధరణి వెలయుత మాచంద్రతారకముగ

మ॥ తనరంగన్నట్టి యశశ్శరీరునకు విద్యారత్నవారాశికిన్
జన సన్మాన్య విశుద్ధవర్తనున కంచత్సత్కృపా రాశికిన్
ఘనకీర్తిన్ భువి నిల్పెఁ గౌరి శివ భక్తశ్రేష్ఠ కోదండ రా
మునకున్ భక్తజనాళిధామునకు బెంపొంపున్ సొంపునిండారఁగన్.

క॥ సోమంచి వంశజలనిధి
సోముఁడు కోదండరామ సుతుఁడతుల యశో
ధాముండా రాధిత శ్రీ
రాముండిది వాసుదేవరాయఁడొనర్చెన్.

శ్రీకాకుళం శ్రీరామకృష్ణ ముద్రణాలయమున ముద్రితము.